జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ శనివారం 13 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 131 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజీ రా.2.00 వరకు తదుపరి శకుని

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## శ్రీరామసాగరమా? సాగు నీటికి కన్నీటి సంద్రమేనా?

- ఖరీఫ్ సీజన్ కష్టాలు తీర్చేనా..?
- ఖరీఫ్ సాగుకుముందు రైతాంగంలో పెరుగుతున్న ఆందోళన
- డెడ్ స్టోరేజీ స్థాయికి ఎస్సారెస్పీ
- సాగు, తాగునీటి అవసరాలపై నెలకొన్న అనిశ్చితి
- వర్షాలపైనే ఆధారపడిన రైతుల భవిష్యత్తు
- రివర్స్ పంపింగ్ పథకం అమలుపై ప్రభుత్వానికి ప్రశ్నలు



ఉత్తర తెలంగాణ రైతాంగానికి జీవనాడిగా,వరప్రదాయినిగా పేరుగాంచిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ) ప్రస్తుతం నీటి కొరతతో ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న వేళ ప్రాజెక్టులో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో రైతుల్లో భయం నెలకొంది. ఒకప్పుడు లక్షల ఎకరాలకు జీవం పోసిన ఎస్సారెస్పీ నేడు డెడ్ స్టోరేజీ దిశగా అడుగులు వేస్తుండటం రైతాంగాన్ని కలవరపెడుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 15.3టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ నీరు కేవలం సాగునీటికే కాకుండా పలు జిల్లాల తాగునీటి అవసరాలకు కూడా ఆధారంగా ఉండటంతో భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ఖరీఫ్ సాగుకు రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకుంటున్న తరుణంలో నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తోంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలపై చిన్నచూపా..?



- ప్రహరీ గోడ లేక విద్యార్థుల ప్రాణాలకు ముప్పు
- ఆర్టీసీ బస్సులు ఆగక నిత్యం రెండు కిలోమీటర్లు నడుస్తున్న విద్యార్థులు
- విద్యాశాఖ, ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న తల్లిదండ్రులు, ప్రజలు

## భూంపల్లి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ తీగలు

- నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ లైన్లతో ప్రాణభయం
- పొలాల్లో పని చేయాలంటే భయం..
- పశువులను మేపాలంటే వణుకు
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు
- ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని రైతుల ఎదుకోలు





## నిజాంసాగర్‌లో హృదయ విదారక ఘటన.. ఇద్దరు చిన్నారులతో తండ్రి ఆత్మహత్య

నిజాంసాగర్ ప్రాజెక్టులో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన బోయి కృష్ణ (34) తన ఇద్దరు చిన్నారులు రక్షిత్ (9), అనన్య (5)తో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ విషాదంలో ముంచెత్తింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ తన భార్య సవితతో కలిసి పటాన్‌చేరు ప్రాంతంలో నివాసముంటూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి రక్షిత్, అనన్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పిల్లల విషయంలో కూడా విభేదాలు తలెత్తాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.



# గడ్డం ఇందుప్రియపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు: జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి)** సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో అసత్య ప్రచారం చేస్తూ, వ్యక్తిగతంగా దూషిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు గడ్డం ఇందుప్రియ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను గతంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకురాలిగా చురుకుగా పనిచేస్తున్నానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక కొందరు వ్యక్తులు పక్కా ప్రణాళికతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వ్యక్తులపై కేసు నమోదైందని గుర్తు చేశారు. అయినప్పటికీ అదే తరహాలో మళ్లీ ఫేస్‌బుక్, వాట్సాప్ వేదికల ద్వారా తనపై మరియు కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోస్టులు



పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీతో పాటు ఆయన అనుచరులుగా పేర్కొన్న ఇలియాస్, ఇసాక్ షేరు, ముక్తార్, పర్వేజ్ అహ్మద్ తదితరుల పాత్రపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ప్రచారం జరుగుతోందని ఆమె అన్నారు. మహిళగా రాజకీయంగా ఎదుగుతున్న తనను అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మహిళల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్న వారిపై మహిళా కమిషన్‌కు, పార్టీ క్రమశిక్షణ కమిటీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. "ఏమైనా సరే ఎవరికి భయపడే ప్రసక్తే లేదు. నిజం కోసం, నా గౌరవం కోసం చట్టబద్ధంగా పోరాడుతాను" అని గడ్డం ఇందుప్రియ స్పష్టం చేశారు.

# ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి వేతనాలు సకాలంలో చెల్లించాలి

ఐసిడిఎస్ అంగన్వాడి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూన్ 12 నిజామాబాద్** జిల్లా భీమ్గల్ మండలంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి టీచర్ హెల్పర్ కు ప్రతినెల 1వ తేదీ వేతనం చెల్లించాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పి ఎం సి మొత్తం 4 131 కేంద్రాలు తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడి ఎస్ బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి వేతనాలు సకాలంలో రావట్లేదు ఎప్పుడొస్తాయో స్పష్టత ఉండట్లేదు దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున వేతనాలు ప్రతి నెల ఒకటవ తేదీ వచ్చే విధముగా ప్రభుత్వం నిర్ణయము చేయాలి రాష్ట్ర ప్రభుత్వం తేదీ 26 526 నా జారీ చేసిన ఆర్ సి నెంబర్ 8 3 0 2 8 4 2 1 0 2 టి ఎస్ ఎస్ పి డి జి టి 620 25 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం చేయాలని ఐసిడిఎస్ కు అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుత ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి ఐసిడిఎస్ లో బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి కోరుతున్నాం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70'000 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు అత్యధికులు ఉన్నారు నేటికి వీరికి ఎలాంటి చట్టభద్రత సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు 18000 వేతనం పెంచుతామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటి ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ పిఆర్సిఎస్ తదితర డబ్బులను సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు ఖాళీ పోస్టులు భరితి తదితర ఇతర అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నిటిని పరిష్కరించాలని కోరడం జరిగింది పై అంశాల్లో పాటు ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ ఈ పి 2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి రాష్ట్రంలో తేదీ తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ ఫ్రీ ప్రైమరీ పిఎంసి విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి డిమాండ్స్ /ఆర్ సి నెంబర్ 8 3 0 8 284/ 21 /02 /టి ఎస్ ఎస్/ పి డి జి టి 6 2025 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పిఎంసి మొత్తం నాలుగు వేల ఒక వంద ముప్పై కి కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగించడం వెంటనే ప్రభుత్వ నిర్ణయం చేయాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల అంగన్వాడి అధ్యక్షురాలు ప్రమీల గంగ లక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొని మండల విద్య అధికారికి స్వామి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి : సిరికొండ ఎస్సై రామకృష్ణ

సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 12 సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామంలో శుక్రవారం సిరికొండ ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అలాగే చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించక ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు హెల్మెట్ ధరించకపోవడంతో తలకు తీవ్రమైన గాయాలయి చివరి నిమిషంలో ప్రాణాలు కోల్పోతున్నారని మైనర్ లకు వాహనాలు ఇవ్వద్దని, ఇచ్చినచో వారిపై కేసులు నమోదు చేస్తామని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులకు ఎవరికి ఓటీపీలు చెప్పద్దని, ఖాతాలో డబ్బులు కాళీ చేస్తారని ఎస్ఐ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం నరసయ్య, ఉప సర్పంచ్ ఏనుగు రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు



# ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం"

**అనే లక్ష్యంతో బాల కార్మిక రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి**

**బాలకార్మిక నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించిన**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి)** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక నిర్మూలనకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్యం అనేది ప్రతి చిన్నారి హక్కు అని, పిల్లలు విద్యను అభ్యసిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, హోటళ్లు, దుకాణాలు, పరిశ్రమలు, ఇతర వ్యాపార సంస్థల్లో బాల కార్మికులను నియమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను




ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు పంపకుండా పాఠశాలలకు పంపాలని, బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రతినిధులు, పౌర సమాజం భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

"ప్రతి చిన్నారికి విద్య -- ప్రతి చిన్నారికి బాల్యం" అనే లక్ష్యంతో బాల కార్మిక రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 12** బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శుక్రవారం రోజున కామారెడ్డి శాసనసభ్యులు కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, బీబీపేట గ్రామ సెక్రెటరీ రమేష్, బీబీపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఇస్సానగర్ సర్పంచ్ ధర్మగారి రాజా గౌడ్, మందాపూర్ సర్పంచ్ హరీష్ యాదవ్, బాపురెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఆముదాల నరేందర్, రంజిత్ గౌడ్, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## దేశానికి రైతు వెన్నుముక

యాడవరం సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 12** దేశానికి రైతే వెన్నెముక అని రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని అట్టి పథకాలను రైతులు వినియోగించుకోవాలని యాడవరం సర్పంచ్ గొబ్బూరు సుధారాణి బాపురెడ్డి కోరారు. వచ్చే వర్షాకాలంలో వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా సన్నవడ్లను పండించాలని మరియు పంట మార్పిడి చేసి భూమిలోని సారవంతంగా పెంపొందించి అధిక దిగుబడులను పొందాలని ఆమె కోరారు. సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని సేంద్రియ ఎరువుల ఉపయోగంతో అధిక దిగుబడి సాధించాలని ఆమె కోరారు. రైతుల సంక్షేమం వ్యవసాయ రంగ అభివృద్ధి ద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## మూడు రోజుల్లో ధాన్యం కోనుగోలు పూర్తి చేయాలి....

జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



**నాగిరెడ్డిపేట్,జూన్ 12(ప్రజాజ్యోతి);** మూడు రోజుల్లో ధాన్యం కోనుగోలు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్,వాడి,లింగంపల్లి కలాన్,బంజారాలతో పాటు తాండూర్ సొసైటీ పరిధిలోనీ ఆత్మకూర్, జలాల్ పూర్,రాఘవపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా లారీల సంఖ్యను పెంచి మూడు రోజుల్లో వరిధాన్యం కోనుగోలు పూర్తిచేయాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ యాసంగికి 401 కొనుగోలు కేంద్రాల ద్వారా 4 లక్షల 41వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేశామని, దీనికి గాను 60వేల 620 మంది రైతుల ఖాతాలో రూ.1006 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు,డిఎం శ్రీకాంత్,డిటి సురేష్,తహసీల్దార్ భిక్షపతి, ఏపీఎం రాంనారాయణ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడీ గంగారెడ్డి,సీఈవో మురళి,ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ శోచనీయం

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 12** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వేసిన రాజ్యసభ నామినేషన్‌ను కుట్రపూరితంగా సాంకేతిక కారణాలతో ఎన్నికల కమిషన్ తిరస్కరించడం శోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేయగానే హడావిడిగా రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరించడం కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు ఒక మహిళ నేతను అందులోనూ బలహీన వర్గాల కోసం నిజాయితీ,నిబద్ధత కలిగి గాంధేయ మార్గంలో పోరాడే మహిళా నాయకురాలిని రాజ్యసభకు వెళ్లకుండా బీజేపీ అడ్డుకోవడం తగదన్నారు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించకుండా అపహాస్యం చేస్తూ కేంద్రంలో అధికారంలో ఉన్నామని ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం తగదన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని రాజ్యాంగం విలువలను కాపాడాలన్నారు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉన్నందున న్యాయ వ్యవస్థ పై నమ్మకముందని న్యాయం తప్పకుండా గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన బాలికలకు సన్మానం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డీప్ --డిఆర్డిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ కిశోర బాలికల సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో హైదరాబాద్‌లోని పాత అసెంబ్లీ భవనంలో రాష్ట్ర స్థాయి స్నేహ మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలకు సంబంధించిన వివిధ సామాజిక అంశాలపై కిశోర బాలికలు చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా నుంచి రేఖ (రాజంపేట మండలం), సమంత (దోమకొండ మండలం), నైతిని (భిక్నూర్ మండలం), నవ్యశ్రీ (మాచారెడ్డి మండలం) పాల్గొన్నారు. వీరిలో నవ్యశ్రీ సోషల్ జస్టిస్ మంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, మిగిలిన బాలికలు పార్లమెంట్ సభ్యులుగా చర్చల్లో పాల్గొన్నారు. రేఖ దివ్యాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరంపై, నైతిని మద్యపాన నిషేధంపై, సమంత బాల్య వివాహాల నిర్మూలన మరియు బాలికల విద్యాభివృద్ధిపై సమర్థవంతంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

వారి వాదన నైపుణ్యం, అంశాలపై అవగాహనకు ఆకర్షితులైన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న బాలికలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సన్మానించి అభినందించారు. వారి ప్రతిభను గుర్తిస్తూ నోట్‌బుక్స్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే బాలికల తల్లిదండ్రులను కూడా అభినందించారు.

కిశోర బాలికలు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకుని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం లు, ఏపీఎంలు, సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్‌లో హృదయ విదారక ఘటన.. ఇద్దరు చిన్నారులతో తండ్రి ఆత్మహత్య





**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 12** నిజాంసాగర్ ప్రాజెక్టులో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన బోయి కృష్ణ (34) తన ఇద్దరు చిన్నారులు రక్షిత్ (9), అనన్య (5)తో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ విషాదంలో ముంచెత్తింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ తన భార్య సవితతో కలిసి పటాన్‌చేరు ప్రాంతంలో నివాసముంటూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి రక్షిత్, అనన్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పిల్లల విషయంలో కూడా విభేదాలు తలెత్తాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పిల్లలను తనకు దక్కనివ్వనని కృష్ణ పలుమార్లు బెదిరించినట్లు బంధువులు వెల్లడించారు. జూన్ 11న కృష్ణ తన ఇద్దరు పిల్లలను బైక్‌పై తీసుకుని పటాన్‌చేరు నుంచి బయలుదేరాడు. అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్నాడు. అక్కడ కొంతసేపు గడిపిన తర్వాత తన బావమరిది నవీన్‌కు వాట్సాప్ ద్వారా పిల్లలతో కలిసి నీటిలో ఉన్న ఫొటోను, సెల్ఫీ ఫోటోలను పంపించాడు. అదే సమయంలో "నేను చనిపోతున్నా" అంటూ సందేశం కూడా పంపినట్లు తెలిసింది. ఆ సందేశం చూసిన కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెంటనే అతడిని సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అనంతరం కృష్ణ తన ఇద్దరు చిన్నారులను ప్రాజెక్టు నీటిలోకి తోసి, తాను కూడా నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే బంధువులు, గ్రామస్తులు, పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. అరేపల్లి గ్రామ శివారులోని ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో జాలర్ల సహాయంతో విస్తృతంగా వెతికారు. గాలింపు చర్యల్లో మొదట ఒక చిన్నారి మృతదేహం లభించింది. అనంతరం కృష్ణతో పాటు మరో బాలుడి మృతదేహాన్ని కూడా వెలికితీశారు. శుక్రవారం ఉదయం ముగ్గురి మృతదేహాలను పూర్తిగా వెలికితీయడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. చిన్నారుల మృతదేహాలను చూసి అక్కడున్న వారంతా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మృతుడి సోదరుడు సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు ప్రధాన కారణమా, లేక ఇతర వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. కృష్ణ మొబైల్ ఫోన్, వాట్సాప్ సందేశాలు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను పరిశీలిస్తున్నారు. ఒక తండ్రి తీసుకున్న కఠిన నిర్ణయం ఇద్దరు అమాయక చిన్నారుల ప్రాణాలను బలితీసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. చిన్నారుల భవిష్యత్తు కళ్లముందే ముగిసిపోవడంతో గ్రామస్తులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నిజాంసాగర్ ప్రాంతంలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. కుటుంబ విభేదాలు ఎంతటి విషాదాలకు దారితీస్తాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.

# యూరియా కోసం రైతుల అవస్థలు

### ఆన్‌లైన్ బుకింగ్ విధానంపై బీజేపీ ఆగ్రహం
### ఎమ్మార్వో కు వినతి పత్రము అందజేత





**రుద్రూర్, జూన్ 12 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ యూరియా బుకింగ్ యాప్ రైతులకు ప్రయోజనం చేకూర్చాల్సింది పోయి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బీజేపీ ఇందూరు జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి విమర్శించారు. యూరియా బుకింగ్,పంపిణీ ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రుద్రూర్ తహసీల్దార్ తారాబాయికి బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు యూరియా అత్యవసరంగా అవసరమవుతోందన్నారు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల గ్రామీణ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యాప్‌లో బుక్ చేసుకున్న యూరియా కోసం రైతులు మండల కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని,దీంతో అదనపు రవాణా ఖర్చులు భరించడంతో పాటు సమయం, శ్రమ వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం పలుమార్లు కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యాప్‌లో సూచించిన పంపిణీ కేంద్రాలు గ్రామాలకు దూరంగా ఉండటంతో చిన్న,సన్నకారు రైతులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. యాప్‌లో మండల యూనిట్‌కు బదులుగా రైతులకు సమీపంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక ఎరువుల దుకాణాలను పంపిణీ కేంద్రాలుగా గుర్తించాలని కోరారు. దీనివల్ల రైతులకు సకాలంలో యూరియా అందడంతో పాటు రవాణా భారం తగ్గి వ్యవసాయ పనులు సజావుగా సాగుతాయని పేర్కొన్నారు. అలాగే ఎకరానికి ఎంత యూరియా కేటాయిస్తున్నారనే విషయంపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎలాంటి స్పష్టత లేకపోవడం వల్ల రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని,ఆన్‌లైన్ విధానంలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అనుకూలంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు ఇబ్బందులు కలిగించే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎర్రోళ్ల గంగాధర్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రశాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ,ఏముల నవీన్,ప్రధాన కార్యదర్శులు ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్,ఉపాధ్యక్షుడు రేపల్లి సాయి ప్రసాద్,బోజిగొండ అనిల్,బేగరి వినోద్ కుమార్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బేగరి శివప్రసాద్,బేగరి సాయికుమార్, అంబం సర్పంచ్ కుర్లెపు గంగాధర్,కోశాధికారి కటిక రామరాజు,సీనియర్ నాయకులు వెంకటేశ్వర గుప్తా,పార్వతి మురళి,సూర్యకాంత్, రాజవరప్రసాద్ ,జీలకర్ర మహేందర్ ,శ్యామ్ ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణాభివృద్ధే మా లక్ష్యం..

వర్షాకాలం ముందస్తు చర్యలపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్‌లి



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి)** గత ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల కామారెడ్డి పట్టణంలోని రోడ్లు, కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ వర్షాకాలంలో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కామారెడ్డి మున్సిపాలిటీ ముందస్తుగా నడుం బిగించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డులోని కాకతీయ నగర్ కాలనీ పరిధిలో గల లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీల పూడికతీత, చెత్తాచెదారం తొలగింపు పనులను శుక్రవారం జేసీబీలతో ముమ్మరంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా, డ్రైనేజీలు సాఫీగా సాగేలా =ం2.70 రూపాయలుతో వివిధ వార్డు లలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాంశెట్టి హర్షిత, అంజాద్, గణేష్, రామ్మోహన్, నిట్టు గంగాధర్, మోతిలాల్,మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డి ఈ హన్మాంతారావు, భూపతి,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

–మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి



**నాగిరెడ్డిపేట్,జూన్ 12(ప్రజాజ్యోతి);** నూతన విద్యా సంవత్సరం ఈనెల 15న ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో మండలంలోకి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించి,పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మెనూ ప్రకారం ఆహారం వడ్డించి,వంట పాత్రలు,వంటగదులను శుభ్రంగా ఉంచుకుని మంచి రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చప్పన్ భోగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

--పడిగెల రాజేశ్వరరావు



**సదాశివనగర్, జూన్ 12 (ప్రజాజ్యోతి)** పురుషోత్తమ మాసాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ మందిరం గాంధారి లో శుక్రవారం లక్ష పుష్ప పూజ, చప్పన్ భోగ్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మహంత్ గాంధారికర్ బాబా ఆద్వర్యంలో, అర్చన దీదీ సారథ్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవత్ గీతా పారాయణం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. లక్ష పుష్పాలతో కృష్ణునికి పూజ చేశారు. చప్పన్ భోగ్,ధోండే జేవణ,గురు పూజ జరిగింది. అభిషేకాలు, అర్చనలతో పాటు సంప్రదాయబద్ధంగా భజన కీర్తనలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లాలోని మహానుభావు మందిరాల గురువులు, మాజీ జడ్పీటీసీలు తానాజీరావు, రాజేశ్వర్రావు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం



**రామారెడ్డి జూన్ 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇస్సన్నపల్లి సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న జ్యోతి ఏఎన్ఎం బదిలీ సందర్భంగా తోటి ఏఎన్ఎంలు అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇస్సన్నపల్లి సబ్‌సెంటర్‌లో గత 8 సంవత్సరాలుగా విశేష సేవలందించి, ప్రస్తుతం బదిలీపై దేవునిపల్లి ఆరోగ్య ప్రాథమిక సబ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. సేవా దృక్పథం, విధి నిర్వహణలో అంకితభావం మరియు కష్టపడి పనిచేసే తత్వం అందరి ప్రశంసలను పొందడం జరిగింది. జిల్లా స్థాయి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ఉత్తమ పనితీరుకు గాను జిల్లా స్థాయి అవార్డు కూడా అందుకున్నారు.

ఈ సందర్భంగా డా. సురేష్, మెడికల్ ఆఫీసర్, మాట్లాడుతూ..! అందించిన సేవలను కొనియాడి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు భీమ్, జార్జ్, ఏఎన్ఎం లు మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో పురుషోత్తమ మాసం సందర్భంగా ఘనంగా లక్ష పుష్ప పూజ




**గాంధారి, జూన్ 12 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ మందిరంలో పురుషోత్తమ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం లక్ష పుష్ప పూజ, చప్పన్ భోగ్ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ మహంత్ గాంధారికర్ బాబా ఆధ్వర్యంలో, అర్చన దీదీ సారథ్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా భగవద్గీత పారాయణం నిర్వహించి అనంతరం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. లక్ష పుష్పాలతో శ్రీకృష్ణునికి విశేష పూజలు నిర్వహించగా, చప్పన్ భోగ్ సమర్పణ, ధోండే జేవణ, గురుపూజ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిరసమయం అయింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహానుభావు మందిరాల గురువులు, మాజీ జడ్పీటీసీలు తానాజీ రావు, రాజేశ్వర్ రావు తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.

## దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ సొంతం

– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి)** నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ సొంతం అని, దేశం లో అత్యధిక ప్రజాదరణ ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నే అని అన్నారు. భారత్ ను విశ్వ గురువుగా నిలబట్టడమే ఆయన సంకల్పం అని అందుకు ఆయన అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో అత్యధిక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది అదే విధంగా తెలంగాణ లో కూడా అధికారంలోకి వస్తుందనీ అన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య.

ఫోటో: మృతుని ఫైల్ ఫోటో...... ఎస్సై



**సతీష్ నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండలంలోని పాల్ద గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో తీవ్ర అనారోగ్య కారణాలతో మనస్థాపానికి గురై బురుగుల గంగాధర్ వయసు 65 ఇతని స్వగ్రామం కల్లెడ 15 సంవత్సరాల క్రితం అతని భార్య మరణించడంతో పాల్ద గ్రామంలో నివాసం ఉంటున్నాడు అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో పురుగుమందు సేవించి మృతి చెందడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు. కుటుంబ సభ్యులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించక రాత్రి సుమారు 12.30 గంటల నిమిషాల సమయంలో మరణించడం జరిగిందని మృతుడి అల్లుడు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

## మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి.

ఫోటో: మృతుడి ఫైల్ ఫోటో.



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** మండలంలోని యంచ గ్రామానికి చెందిన దాసరి ధనుష్ కుమార్ వయసు 16 సంవత్సరాలు ఇతడు గురువారం రాత్రి సుమారు11:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన బావకు చెందిన మోటార్ సైకిల్ తీసుకొని బయటకు వెళ్లి గ్రామ శివారులోని చెక్పోస్ట్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో గుర్తుతెలియని బొలెరో వాహనం అతని ఢీకొట్టగా అతని తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం నిజామాబాద్ మనోరమ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో శు క్రవారం ఉదయం 6 గంటలకు మృతి మృతి చెందారు. మృతుని తండ్రి దాసరి లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుర్తుతెలియని బొలెరో వాహన యజమాని గుర్తించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు.

## ధర్మారం చెరువు అలుగు మరమ్మత్తుల పనులకు శ్రీకారం



**రామారెడ్డి, జూన్ 12 ప్రజా జ్యోతి** రామారెడ్డి మండలంలోని ధర్మారం చెరువు అలుగు శిథిలావస్థకు చేరుకోవడంతో రైతుల అవసరాలు, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శు క్రవారం మరమ్మత్తుల పనులను ప్రారంభించారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి సాగునీటి అవసరాలు తీరేలా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ బండి ప్రవీణ్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు అలుగు బలహీనంగా మారడంతో భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ముందస్తు చర్యగా మరమ్మత్తులు చేపట్టామని పేర్కొన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకుల్ తండా సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ నవీన్, మాజీ పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పశుపతి, మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నామాల రవి, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఏకగ్రీవాల ఎన్నిక

--కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి వెల్లడి




**సదాశివనగర్, జూన్ 12 (ప్రజాజ్యోతి)** మండలంలోని కాంగ్రెస్ పార్టీ తుక్కోజి వాడి,తిమ్మజివాడి మరియు దగ్గి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ఆదేశానుసారం గ్రామాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నికైన అభ్యర్థులు తుక్కోజువాడి గ్రామ అధ్యక్షునిగా అభిలాష్. తిమ్మజి వాడి గ్రామ అధ్యక్షుడిగా అశోక్ రావు. దగ్గి గ్రామ అధ్యక్షునిగా నారాయణ. ను గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామాలలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఫీజులను నియంత్రించాలి

సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్




**గాంధారి, జూన్ 12 (ప్రజాజ్యోతి)** ప్రైవేట్ పాఠశాలలు, ఆస్పత్రుల్లో అధిక ఫీజుల వసూళ్లను ప్రభుత్వం నియంత్రించాలని సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలకు విద్య అందించాలంటే లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల్లో అధిక వైద్య ఖర్చుల కారణంగా పేదలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆస్పత్రుల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే ప్రజల పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. వచ్చే వారంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి వాస్తవ పరిస్థితులపై నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సరాప్, కిషన్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ప్రజాపండరి



**నిజాంసాగర్ మండలం జూన్ 12 ప్రజాజ్యోతి** నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రజా పండరి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. అత్యవసర వైద్య ఖర్చులు, ఇతర అవసరాల సమయంలో ఈ నిధి ద్వారా లభించే సహాయం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలు అర్హత మేరకు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకొని ప్రయోజనాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్ద కొడప్‌గల్‌లో డబుల్ బెడ్‌రూమ్ పట్టాలు, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ




**పెద్ద కొడప్‌గల్, జూన్ 12 :(ప్రజాజ్యోతి)** పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు అన్నారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో హామీలు ఇచ్చి వాటి అమలులో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఇండ్ల పట్టాలను అందజేస్తోందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిశీలన

-- సర్పంచ్ బండి ప్రవీణ్



**రామారెడ్డి జూన్ 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని విద్యుత్ సమస్యలను ఎలక్ట్రిసిటీ జిల్లా ఎస్సీ కి వివరించిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, గ్రామంలోని విద్యుత్ సమస్యలు,లో వోల్టేజ్ సమస్య, జనావాసాల పైన ఉన్న 11 కె.వి లైన్, 33 కె.వి లైన్లను షిఫ్ట్ చేయాలని గ్రామంలో డ్యామేజ్ పోల్స్ తొలగించి కొత్త పోల్స్ బిగించాలని, విద్యుత్ సిబ్బంది కొరత లేకుండా చూడాలని, గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అదేవిధంగా మండలానికి ఏఈని కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, అమ్ముల పశుపతి, విద్యుత్ సిబ్బంది, ఇన్చార్జి ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్ ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం.

**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండలంలోని రాంపూర్ మరియు యంచ గ్రామాలలో 33/11 కెవి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ లో భాగంగా మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలదని కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏడిఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# ప్రమాద బాధితుడి విలువైన వస్తువులను భద్రంగా అప్పగించిన 108 సిబ్బంది

## సేవాభావంతో పాటు నిజాయితీ చాటుకున్న ఈఎంటీ నరేష్, పైలట్ ప్రణిత్



**కామారెడ్డి, ప్రతినిధి జూన్ 12(ప్రజాజ్యోతి** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడమే కాకుండా బాధితుల ఆస్తులను సైతం భద్రంగా సంరక్షించి అప్పగించడం ద్వారా 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి తమ సేవా తత్వాన్ని, నిజాయితీని చాటుకున్నారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44)పై పర్నిక హోటల్ ఎదురుగా ఉన్న బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి సకాలంలో వైద్య సహాయం అందించడమే కాకుండా, అతని వద్ద ఉన్న విలువైన వస్తువులను భద్రంగా పోలీసులకు అప్పగించి ప్రశంసలు అందుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. నాగుల ఈశ్వర్ (25) అనే యువకుడు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసి బాధితుడికి అత్యవసర ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆలస్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ సందర్భంగా ప్రమాద బాధితుడి వద్ద ఉన్న సెల్‌ఫోన్, బ్యాగ్ ఇతర వ్యక్తిగత వస్తువులు రోడ్డుపై చెల్లాచెదురుగా ఉండటాన్ని అంబులెన్స్ సిబ్బంది గమనించారు. బాధితుడు అపస్మారక స్థితిలో ఉండటంతో అతని వస్తువులు పోయే అవకాశం ఉందని భావించిన సిబ్బంది వాటిని సేకరించి భద్రంగా తమ వద్ద ఉంచుకున్నారు. ఆసుపత్రికి చేరుకున్న అనంతరం బాధితుడి వస్తువులను సంబంధిత అధికారుల సమక్షంలో కామారెడ్డి పోలీసు అవుట్‌పోస్ట్ అధికారి లక్ష్మణ్‌రావుకు అప్పగించారు.

ఈ ఘటనలో విధులు నిర్వహించిన ఈఎంటీ నరేష్ మరియు అంబులెన్స్ పైలట్ ప్రణిత్ చూపిన బాధ్యతాయుతమైన వైఖరి, నిజాయితీ అందరి ప్రశంసలను అందుకుంటోంది. ప్రమాద బాధితుడి ప్రాణాలను కాపాడేందుకు సమయానికి స్పందించడంతో పాటు అతని విలువైన వస్తువులను సురక్షితంగా అప్పగించడం ద్వారా ప్రజాసేవలో తమ నిబద్ధతను మరోసారి నిరూపించారు. 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను కొనియాడుతూ స్థానికులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడడమే కాకుండా వారి ఆస్తులను సైతం కాపాడుతూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న 108 సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

అత్యవసర వైద్య సేవల్లో నిమగ్నమైన 108 సిబ్బంది సమయస్ఫూర్తి, సేవాభావం, నిజాయితీకి ఈ ఘటన అద్దం పడుతుండగా, వారి సేవల పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా చేసింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలపై చిన్నచూపా..?

## ప్రహరీ గోడ లేక విద్యార్థుల ప్రాణాలకు ముప్పు
## ఆర్టీసీ బస్సులు ఆగక నిత్యం రెండు కిలోమీటర్లు నడుస్తున్న విద్యార్థులు
## విద్యాశాఖ, ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న తల్లిదండ్రులు, ప్రజలు





**కామారెడ్డి రూరల్ జూన్ 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల నిలయంగా మారింది. విద్యార్థుల భద్రత, రవాణా సౌకర్యాల విషయంలో ప్రభుత్వం, సంబంధిత శాఖలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాల అయినప్పటికీ కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడం, ఆర్టీసీ బస్సులు కళాశాల వద్ద ఆగకపోవడం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కళాశాల స్థాపించి ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి స్థాయి ప్రహరీ గోడ నిర్మించకపోవడం పట్ల మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో కళాశాల ఆవరణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. గేదెలు, మేకలు, ఎద్దులు సహా పశువులు స్వేచ్ఛగా కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నాయి. విద్యార్థులు తరగతులకు హాజరవుతున్న సమయంలో కూడా పశువులు కళాశాల ఆవరణలో సంచరిస్తుండటం సాధారణ విషయంగా మారింది. దీనివల్ల విద్యార్థుల భద్రతకే కాకుండా కళాశాల ఆస్తులకు కూడా నష్టం జరుగుతోందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో నాటిన వందలాది మొక్కలు సరైన రక్షణ లేక పశువుల బారిన పడుతున్నాయి. ప్రభుత్వ నిధులతో పెంచిన మొక్కలు నాశనం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొక్కల సంరక్షణ కోసం ఖర్చు చేసిన ప్రభుత్వ ధనం వృథా అవుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కళాశాల చుట్టూ పిచ్చిమొక్కలు, గడ్డి వేగంగా పెరిగే పరిస్థితి నెలకొంది. గడ్డి పెరిగిన ప్రాంతాల్లో పాములు, తేళ్లు, విషపురుగులు సంచరించే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కళాశాలకు రోజూ వందలాది మంది విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ఏదైనా అపశృతి చోటు చేసుకుంటే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇక రవాణా సౌకర్యాల విషయానికి వస్తే విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తాడ్వాయి గ్రామానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండటంతో విద్యార్థులు ఆర్టీసీ బస్సులపై ఆధారపడాల్సి వస్తోంది. నిజాంసాగర్ నుండి కామారెడ్డి వెళ్లే బస్సులు, కామారెడ్డి నుండి నిజాంసాగర్ వెళ్లే బస్సులే విద్యార్థులకు ప్రధాన రవాణా మార్గం. అయితే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ తరగతులకు ఆలస్యంగా చేరుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ముఖ్యమైన పాఠాలు, పరీక్షలు కూడా కోల్పోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా కళాశాల వద్ద బస్సు నిలయం లేకపోవడం, ఉన్నప్పటికీ బస్సులు ఆగకపోవడం మరింత సమస్యగా మారింది. ఉదయం కళాశాలకు చేరుకోవడం, సాయంత్రం ఇంటికి వెళ్లడం విద్యార్థులకు సవాలుగా మారింది. కామారెడ్డి నుండి నిజాంసాగర్ వెళ్లే బస్సులు కళాశాల వద్ద ఆగకపోవడంతో విద్యార్థులు సాయంత్రం రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ తాడ్వాయి బస్టాండ్‌కు చేరుకోవాల్సి వస్తోంది. వర్షం పడుతున్న సమయంలోనూ, మండే ఎండల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, కళాశాల పరిసరాల పరిశుభ్రత, హరితహారం మొక్కల సంరక్షణ, విద్యార్థులకు రవాణా సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి కళాశాల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని, కళాశాల చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి అండ

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
## రాజంపేట రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి రూరల్ జూన్ 12 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు గొప్ప అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. అర్హత కలిగిన లబ్ధిదారులు ఎవరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో పాటు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వివాహ సమయంలో వచ్చే ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో తోడ్పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిర్ధవార్ వై. నిఖిత, శృతి, మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, సర్పంచులు దుబ్బాని శ్రీకాంత్, కామిశెట్టి నరేష్, గర్గుల బాబు, కర్నాల లక్ష్మి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, జీపీఓలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో యూరియా కొరకు ఎమ్మార్వో కు వినతిపత్రం





**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 12** సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు చౌటుపల్లి ప్రభాకర్, బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్ రవీందర్రావుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది యూరియా యాప్ లో కాకుండా షాప్ లో అందించే విధంగా చర్యలు చేపట్టాలని. వరి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఆన్లైన్ బుకింగ్ విధానంలో ఉన్న సాంకేతిక సమస్యలు, సూర్య అందుబాటులో లేక దొరుకుతుందో లేదో అన్న భయంతో రైతులు పడుతున్న ఇబ్బందులను తహసిల్దార్ గారి దృష్టికి తీసుకెళ్లారు రైతులు యాప్ లో బుక్ చేసుకున్నప్పటికీ సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు యూరియా పంపిణీ మరింత పారదర్శకంగా నిర్వహించి, స్థానిక సొసైటీలు మరియు ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తూంపల్లి సర్పంచ్ జినుక రాజేందర్ బిజెపి నాయకులు , రాజేశ్వర్ రెడ్డి, ధర్పల్లి బాబురావు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# చెట్లను నరకొద్దు పచ్చదనాన్ని పెంచండి అడవి శాఖ అధికారి రహిమోన్ బట్




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 12** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరివర్ణాన్ని కాపాడుకుందాం. క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు మొక్కలను నాటి పరివరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. చెట్లు ప్రకృతి అమూల్యమైన సంపద అని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నరకవద్దని ప్రజలకు సూచించారు పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చునని రవి మోహన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్. ప్రభాకర్ మానస. బీట్ ఆఫీసర్లు రాకేష్ నవీన్. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా పాల్గొని మొక్కలు నాటి పరివరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

# యూరియా బుకింగ్ యాప్‌లో మార్పులు చేయాలి



**ప్రజాజ్యోతి, మెండోరా జూన్ 12 రాష్ట్ర** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యూరియా బుకింగ్ యాప్ కారణంగా రైతులు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే తగిన మార్పులు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం యాప్‌లో యూరియా బుకింగ్ కోసం మండల స్థాయిని యూనిట్‌గా తీసుకోవడం వల్ల గ్రామీణ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. యాప్ సూచించిన పంపిణీ కేంద్రాలు అనేక గ్రామాలకు దూరంగా ఉండటంతో రైతులు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందని తెలిపారు.

ఈ నేపథ్యంలో మండల కేంద్రాలకు బదులుగా రైతులకు సమీపంలో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక ఎరువుల దుకాణాలను పంపిణీ కేంద్రాలుగా గుర్తించాలని ఆయన కోరారు. దీంతో రైతులకు సమయం, ధనం ఆదా అవుతుందని అన్నారు. అలాగే ప్రస్తుత వానాకాల సీజన్‌లో రైతులు ఇప్పటికే వరి నాట్లు వేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ఒక ఎకరానికి ఎన్ని బస్తాల యూరియా కేటాయిస్తారనే విషయంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడం రైతాంగంలో అయోమయానికి దారితీస్తోందని అనిల్ పేర్కొన్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే యూరియా బుకింగ్ యాప్‌లో అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టి, ఎకరానికి యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి అనిల్ కోరారు. ఈ విషయమై మెండోర మండల తాసిల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎం. ముత్యంరెడ్డి, కార్యకర్తలు సాయరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ తీగలు

**నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ లైన్లతో ప్రాణభయం**

**పొలాల్లో పని చేయాలంటే భయం..**

**పశువులను మేపాలంటే వణుకు**

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు**

**ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని రైతుల ఎడుకోలు**



**కామారెడ్డి రూరల్ జూన్ 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల ప్రాణాలకు ముప్పుగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల మధ్యగా వెళ్లే విద్యుత్ లైన్లు సాధారణ ఎత్తులో కాకుండా కేవలం నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తులోనే వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వ్యవసాయ పనుల కోసం ప్రతిరోజూ పొలాలకు వెళ్లే రైతులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలోని పలు వ్యవసాయ భూముల మీదుగా వెళ్లే విద్యుత్ తీగలు కిందికి బాగా వంగిపోవడంతో అవి మనుషుల ఎత్తుకు సమీపంగా వచ్చాయని రైతులు చెబుతున్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు మాత్రమే కాకుండా పశువులను మేపడానికి వెళ్లే గ్రామస్తులు కూడా తీవ్ర భయంతో జీవనం సాగిస్తున్నారు.

ముఖ్యంగా గేదెలు, మేకలు, ఎద్దులు వంటి పశువులు విద్యుత్ తీగల కింద సంచరించే పరిస్థితి ఉండటంతో గ్రామంలో ఎప్పుడైనా విషాదం చోటుచేసుకునే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు కూడా పొలాల ప్రాంతాలకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో విద్యుత్ తీగలు మరింత కిందికి వంగే ప్రమాదం ఉందని, తడి నేల కారణంగా విద్యుత్ ప్రభావం పెరిగి మనుషులు, పశువులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడవచ్చని చెబుతున్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతున్నారు. ట్రాక్టర్లు, కల్టివేటర్లు, గడ్డి మోసే వాహనాలు, ఇతర వ్యవసాయ యంత్రాలు పొలాల్లోకి తీసుకెళ్లే సమయంలో ఈ విద్యుత్ తీగలు తీవ్ర అవరోధంగా మారుతున్నాయి. ఎత్తయిన వ్యవసాయ పరికరాలు తీగలకు తగిలే ప్రమాదం ఉండటంతో రైతులు ప్రతి క్షణం భయంతోనే వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నారు. గ్రామ రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించినా సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు మాత్రం చేపట్టడం లేదని మండిపడుతున్నారు. విద్యుత్ స్తంభాలను బలపరచడం, తీగలను సరైన ఎత్తుకు ఎత్తడం, పాడైన భాగాలను మార్చడం వంటి పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. "మేము పొలాలకు వెళ్లాలంటే భయపడుతున్నాం. గేదెలను మేపడానికి తీసుకెళ్లినా గుండెల్లో ఆందోళన ఉంటుంది. చిన్నపిల్లలు పొలాల వైపు వెళ్లినా భయమే. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. భూంపల్లి గ్రామ ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను వేడుకుంటూ నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి సరైన ఎత్తుకు ఎత్తాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, పాడైన తీగలను మార్చాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని అత్యవసర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి భూంపల్లి గ్రామ రైతులు, కూలీలు, గ్రామస్తులు, పశువుల ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ప్రమాదం జరిగే ముందే సమస్యను పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ క్షేత్రాల్లో నెలకొన్న ఈ పరిస్థితి గ్రామ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది.

# ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి వేతనాలు సకాలంలో చెల్లించాలి

## ఐసిడిఎస్ అంగన్వాడి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూన్ 12 నిజామాబాద్** జిల్లా భీమ్గల్ మండలంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి టీచర్ హెల్పర్ కు ప్రతినెల 1వ తేదీ వేతనం చెల్లించాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పి ఎం సి మొత్తం 4 131 కేంద్రాలు తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడి ఎస్ బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి వేతనాలు సకాలంలో రావట్లేదు ఎప్పుడొస్తాయో స్పష్టత ఉండట్లేదు దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున వేతనాలు ప్రతి నెల ఒకటవ తేదీ వచ్చే విధముగా ప్రభుత్వం నిర్ణయము చేయాలి రాష్ట్ర ప్రభుత్వం తేదీ 26 526 నా జారీ చేసిన ఆర్ సి నెంబర్ 8 3 0 2 8 4 2 1 0 2 టి ఎస్ ఎస్ పి డి జి టి 620 25 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం చేయాలని ఐసిడిఎస్ కు అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుత ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి ఐసిడిఎస్ లో బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి కోరుతున్నాం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70'000 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు అత్యధికులు ఉన్నారు నేటికి వీరికి ఎలాంటి చట్టభద్రత సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు 18000 వేతనం పెంచుతామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటి ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ పిఆర్సిఎస్ తదితర డబ్బులను సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు ఖాళీ పోస్టులు భరితి తదితర ఇతర అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నిటిని పరిష్కరించాలని కోరడం జరిగింది పై అంశాల్లో పాటు ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ ఈ పి 2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి రాష్ట్రంలో తేదీ తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ ఫ్రీ ప్రైమరీ పిఎంసి విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి డిమాండ్స్ /ఆర్ సి నెంబర్ 8 3 0 8 284/ 21 /02 /టి ఎస్ ఎస్/ పి డి జి టి 6 2025 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పిఎంసి మొత్తం నాలుగు వేల ఒక వంద ముప్పై కి కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగించడం వెంటనే ప్రభుత్వ నిర్ణయం చేయాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల అంగన్వాడి అధ్యక్షురాలు ప్రమీల గంగ లక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొని మండల విద్య అధికారికి స్వామి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది






# యూరియా.... రైతుల నానా హైరానా

**యాప్ విధానంతో ఎరువుల కోసం రైతుల అవస్థలు**

**అంక్సాపూర్‌లో రోడ్డెక్కిన అన్నదాతలు**

**జాతీయ రహదారిపై ధర్నాతో స్తంభించిన రాకపోకలు**

**కలెక్టర్ స్పందించాలని రైతుల డిమాండ్**

**ఆరు లారీల యూరియా సరఫరాకు అధికారుల హామీ**







**ప్రజాజ్యోతి,వేల్పూర్, జూన్ 12:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన వేళ యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. యూరియా పంపిణీలో అమలవుతున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే ఎరువులను అందించాలని డిమాండ్ చేస్తూ అంక్సాపూర్ గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. గురువారం పెద్ద సంఖ్యలో రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. యూరియా అందక పంటల సాగు పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "యూరియా ఇవ్వాలి", "యాప్ విధానం ఎత్తివేయాలి", "కలెక్టర్ వెంటనే స్పందించాలి" అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు. రైతుల ధర్నాతో కొంతసేపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న బాల్కొండ సీఐ జన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, రేపటిలోపు ఆరు లారీల యూరియాను అంక్సాపూర్ గ్రామానికి సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. అయితే యాప్ విధానం కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో అన్నదానం.

ఫోటో: అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం.



**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ జరిపిన సత్రంలో దాత నరసింహ చారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దేవరాజ్, జడల నరేష్, వడ్డే రవి, హరీష్, సుమన్, గోపి గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి: ఎస్ఐ వినయ్



**(ప్రజాజ్యోతి--నందిపేట్)** యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు నందిపేట్ మండలం మల్లారం గ్రామంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందిపేట్ ఎస్ఐ వినయ్ హాజరై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు విద్య, ఉపాధి అవకాశాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు, నిల్వ, రవాణా చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని ఎస్ఐ వినయ్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

అనంతరం యువతతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## యూరియా యాప్ రద్దు చేయాలి


ఏర్గట్ల మండల భారతీయ జనతా పారీ

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, జూన్ 12:** యూరియా యాప్ ను రద్దు చేయాలని కోరుతూ ఏర్గట్ల



మండలం బిజెపి పార్టీ శాఖ శుక్రవారం ఏర్గట్ల తహసిల్దార్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాయకుడు గంగారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి సంఘం అనిల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యూరియా యాప్ ను తీసుకొచ్చి రైతులకు శాపంగా మారిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు, రైతులకు మాయమాటలు చెప్పి అరచేతిలో స్వర్గం చూపిందని, అధికారం లోకి వచ్చాక ఇప్పుడు ప్రభుత్వం రైతులను ముంచడమే ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వలన రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, ఇబ్బంది కి గురవుతున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు పాత పద్ధతిలోనే సరిపడే విధంగా యూరియా యాప్ లేకుండా యూరియా ఎరువు సంచులను అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, పార్టీ నాయకులు గుండ విట్టల్, కూరాకుల రమేష్,తదితరులు, పాల్గొన్నారు

## కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు పంపిణ



**కోటగిరి, జూన్ 12, ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా కోటగిరి గ్రామంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధినేత బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ వారి సహకారంతో శుక్రవారం మాస్టర్ కోచింగ్ సెంటర్ అధినేత పంది ముక్కుల గోపి, చేతుల మీదుగా యువకులకు క్రికెట్ కిట్లు అందజేయడం జరిగింది. గోపి మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా దృఢంగా ఉండాలని ఫోన్ ని వదిలి గ్రౌండ్లలో సమయం కేటాయించాలని యువకులకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ,, పత్తి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామసాగరమా?.. సాగు నీటికి కన్నీటి సంద్రమేనా?

**ఖరీఫ్ సీజన్ కష్టాలు తీర్చేనా..?**

**ఖరీఫ్ సాగుకుముందు రైతాంగంలో పెరుగుతున్న ఆందోళన**

**డెడ్ స్టోరేజీ స్థాయికి ఎస్సారెస్పీ**

**సాగు, తాగునీటి అవసరాలపై నెలకొన్న అనిశ్చితి**

**వర్షాలపైనే ఆధారపడిన రైతుల భవిష్యత్తు**

**రివర్స్ పంపింగ్ పథకం అమలుపై ప్రభుత్వానికి ప్రశ్నలు**









**ఏర్గట్ల, జూన్ 10:** ఉత్తర తెలంగాణ రైతాంగానికి జీవనాడిగా,వరప్రదాయినిగా పేరుగాంచిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ) ప్రస్తుతం నీటి కొరతతో ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న వేళ ప్రాజెక్టులో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో రైతుల్లో భయం నెలకొంది. ఒకప్పుడు లక్షల ఎకరాలకు జీవం పోసిన ఎస్సారెస్పీ నేడు డెడ్ స్టోరేజీ దిశగా అడుగులు వేస్తుండటం రైతాంగాన్ని కలవరపెడుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 15.3టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ నీరు కేవలం సాగునీటికే కాకుండా పలు జిల్లాల తాగునీటి అవసరాలకు కూడా ఆధారంగా ఉండటంతో భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ఖరీఫ్ సాగుకు రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకుంటున్న తరుణంలో నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే మృగశిర కార్తె ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం మరో సమస్యగా మారింది. రానున్న రోజుల్లో కూడా తగినంత వర్షపాతం నమోదు కాకపోతే పంటల సాగు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతుల ఆశలన్నీ ఆకాశం వైపే నిలిచిపోయాయి. ఇదిలా ఉంటే, ఎస్సారెస్పీకి ఊపిరి పోస్తుందని భావించిన రివర్స్ పంపింగ్ పథకం అమలు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గోదావరి జలాలను ప్రాజెక్టులోకి మళ్లించి ఉంటే నేటి పరిస్థితి వచ్చేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రివర్స్ పంపింగ్ పథకానికి లిఫ్టులు, మోటార్లు అన్ని రెడీగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఒకప్పుడు ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నేడు నీటి కోసం ఎదురుచూస్తున్న దుస్థితి రైతులను కలచివేస్తోంది. ఖరీఫ్ సీజన్‌కు ముందే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతాంగం కోరుతోంది. లేకపోతే ఈ ఖరీఫ్‌లో పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

"శ్రీరాంసాగరం నిండితే రైతు ముఖంలో చిరునవ్వు... ఖాళీ అయితే రైతు కంటిలో కన్నీరు" అనే మాట మరోసారి వాస్తవంగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఒకప్పుడు ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నేడు నీటి కొరతతో సతమతమవుతుండటం రైతాంగాన్ని కలచివేస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి రివర్స్ పంపింగ్ పథకాన్ని వేగవంతం చేయడంతో పాటు రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**రివర్స్ పంపింగ్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం :**

పూర్ణానందం

(ఫోటో–1 : పూర్ణానందం, ఏర్గట్ల మండల నాయకులు, తాళ్ళ రాంపూర్ గ్రామం)

ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ పథకంపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. గోదావరి జలాలను ప్రాజెక్టులోకి మళ్లించే పనులు సకాలంలో పూర్తిచేసి ఉంటే నేడు రైతులు నీటి కోసం ఆందోళన చెందాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

వర్షాలపైనే రైతుల ఆశలు : నర్సారెడ్డి

(ఫోటో–2 : నర్సారెడ్డి, రైతు, తొర్తి గ్రామం)

తొర్తి గ్రామ రైతు నర్సారెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశలన్నీ ప్రస్తుతం వర్షాలపైనే ఉన్నాయని తెలిపారు. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నప్పటికీ సాగునీటి పరిస్థితి స్పష్టంగా లేకపోవడం రైతులను కలవరపెడుతోందన్నారు. ఒకవేళ వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖరీఫ్‌పై అనిశ్చితి : గుల్లె రాజేశ్వర్

(ఫోటో–3 : గుల్లె రాజేశ్వర్, రైతు, ఏర్గట్ల గ్రామం)

ఏర్గట్ల గ్రామానికి చెందిన రైతు గుల్లె రాజేశ్వర్ మాట్లాడుతూ, ఎస్సారెస్పీ నీటి నిల్వలు రోజురోజుకూ తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకొని రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని కోరారు. రైతులు అప్పులు చేసి పంటల కోసం సిద్ధమవుతుంటే నీటి కొరత వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

**రైతాంగం ఎదురు చూపులు**

ప్రస్తుతం ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని వేలాది మంది రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. రానున్న రోజుల్లో గోదావరి పరివాహక ప్రాంతాల్లో మంచి వర్షాలు కురిసి ప్రాజెక్టులోకి నీరు చేరితేనే పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ:

## యూరియా లింక్ పేరుతో రైతులను దోపిడి





**ఇందల్వాయి, జూన్ 12, (ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల యాజమాన్యాలు యూరియా అమ్మకాల పేరుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నాయి. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో యూరియాకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు అక్రమ సంపాదనకు తెరలేపారు. యూరియా కావాలంటే ఖచ్చితంగా ఇతర అనవసరమైన మందులు, లిక్విడ్లు కొనాల్సిందేనంటూ 'లింక్' నిబంధనలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.?కృత్రిమ కొరత.. ముందస్తు బుకింగ్స్ మోసాలు?మార్కెట్‌లో యూరియా కొరత రాబోతోందంటూ ప్రైవేట్ డీలర్లు కృత్రిమ భయాలు సృష్టిస్తున్నారు. "ఇప్పుడే బుక్ చేసుకోకపోతే తర్వాత దొరకదు" అంటూ అమాయక రైతుల నుంచి ముందస్తుగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీరా దుకాణానికి వెళ్తే, ప్రభుత్వ నిర్దేశిత ధర కంటే ఎక్కువ వసూలు చేయడమే కాకుండా.. కాలం చెల్లిన నకిలీ పురుగుల మందులను, టానిక్‌లను అంటగడుతున్నారు. వ్యాపారుల ఒత్తిడి తట్టుకోలేక, పెట్టుబడి భారం ఎక్కువైనా రైతులు అప్పులు చేసి మరీ వీటిని కొనాల్సి వస్తోంది.

**పి.ఓ.ఎస్ బిల్లులు ఇవ్వకుండానే విక్రయాలు**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఫర్టిలైజర్ దుకాణంలో ఆధార్ అనుసంధానంతో పి.ఓ.ఎస్ మిషన్ ద్వారానే రసీదు ఇచ్చి ఎరువులు విక్రయించాల్సి ఉంటుంది. కానీ, ఇక్కడి ప్రైవేట్ వ్యాపారులు మాత్రం పి.ఓ.ఎస్ మిషన్లను పక్కనబెట్టి, సొంతంగా చేతితో రాసిన చీటీలు ఇస్తూ నల్లబజారుకు దారి తీస్తున్నారు. ప్రశ్నించిన రైతులపై "స్టాక్ లేదు.. ఎక్కడికైనా వెళ్ళి చెప్పుకోండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిఘా కరవు.. చర్యలు శూన్యం**

ఈ దోపిడీపై మండలంలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నా.. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారని రైతులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, లింక్ మందుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న డీలర్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఈ ప్రాంత రైతాంగం డిమాండ్ చేస్తోంది.

**సహకార సంఘాల ద్వారానే కొనుగోలు చేయాలి:**

మండల వ్యవసాయ అధికారి (ఇూా) శ్రీకాంత్

"ప్రైవేట్ వ్యాపారులు ఎవరైనా యూరియాతో పాటు లింక్ మందులు అంటగడితే రైతులు నేరుగా మాకు ఫిర్యాదు చేయవచ్చు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం ఇది నేరం. సాధ్యమైనంత వరకు రైతులు ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయించకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలి. అధిక ధరలకు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం."

## ఈరోజు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అందాపూర్ లో సర్పంచ్ పో రెడ్డి.

గంగాధర్ మహిళా భవనం కోసం భూమి పూజ చేశారు.

**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 12..** నిజమా బాద్ జిల్లా బోధన్ మండలంలోని ఈరోజు ఆమ్దాపూర్ గ్రామంలో మహిళల కోరిక మేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి సహకారంతో సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ గారి కృషితో మహిళా భవనం భూమి పూజ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పిసిసి డెలిగెట్ గంగ శంకర్ గారు, సంజీవ్ రెడ్డి గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుమ్మాజీ వార్డు సభ్యులు జయ సుమలత, కూనింటి రాజు, నర్రా సుధాకర్, సమీరుద్దీన్ గ్రామ పెద్దలు జాయ నాగన్న, బొర్ర పల్లన్న, నవత్ నాగిరెడ్డి,మారుతి, గణపతి, శంకర్ , రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ, ఖాజా,సతీష్ కార్యకర్తలు కార్యదర్శి రంజిత్ ఐకేపీ సిబ్బంది దీపా గారు సిఏ అంజలి మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత మరియు ఇతర మహిళలు పాల్గొన్నారు.



## ఇందల్వాయి నూతన ఎస్ఐ సుమలతను సన్మానించిన బీజేపీ నాయకులు



**ఇందల్వాయి, జూన్ 12, ( ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ా×) గా బాధ్యతలు చేపట్టిన సుమలతను మండల బీజేపీ శాఖ తరపున శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి శాలువా కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ?అనంతరం మండలంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై ఎస్ఐతో నాయకులు ప్రత్యేకంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలను కాపాడటంలో ముందంజలో ఉండాలని కోరారు. ఇందుకు మండల ప్రజలు, నాయకుల తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడు శ్రీనివాస్ జెల్లెల్ల, జిల్లా నాయకులు నాయిడి రాజన్న, తన్నీరు శ్రీనివాస్, సర్పంచ్‌లు కన్నె రాజేందర్, జగత్ సింగ్, ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ చారి మరియు మండల స్థాయి నాయకులు మోహన్ రెడ్డి, గంగారాం, సక్కి లక్ష్మీ నారాయణ, అశోక్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, భాస్కర్, మహేందర్, నడిపి రాజు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌ను రద్దు చేయాలి: ఎమ్మార్వోకు బీజేపీ వినతి



**ఇందల్వాయి, జూన్ 12 ( ప్రజా జ్యోతి ):** రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతమున్న యూరియా బుకింగ్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని ఇందల్వాయి మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గారికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ముందుగా నాయకులందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ?అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఆన్‌లైన్ యాప్ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య రైతులకు యూరియా లభ్యత కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ విధానాన్ని తొలగించి, గతంలో లాగే స్థానిక ప్రాథమిక వ్యవకార సహకార సంఘాలు (సొసైటీలు), స్థానిక ఫెర్టిలైజర్ దుకాణాల ద్వారా రైతులకు యూరియా అందుబాటులోకి తేవాలని కోరారు. అదేవిధంగా, ఎకరానికి ఎంత చొప్పున యూరియా కేటాయిస్తున్నారనే విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడు శ్రీనివాస్ జెల్లెల్ల, జిల్లా నాయకులు నాయిడి రాజన్న, తన్నీరు శ్రీనివాస్, సర్పంచ్‌లు కన్నె రాజేందర్, జగత్ సింగ్, ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ చారి, మరియు పార్టీ మండల స్థాయి నాయకులు మోహన్ రెడ్డి, గంగారాం, అశోక్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, భాస్కర్, మహేందర్, నడిపి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్, మాక్లూర్ మండలాల్లో శనివారం విద్యుత్ కోత.



**నందిపేట్ ప్రజాజ్యోతి :** 132/33 కేవీ, 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో అత్యవసర మరమ్మతు పనుల కారణంగా నందిపేట్, డొంకేశ్వర్, మాక్లూర్ మండలాల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మరమ్మతు పనులు పూర్తైన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని నందిపేట్ ఏడీఈ ఎం. అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వానొస్తే..ఇంతేనా

## హైడ్రా, గ్రేటర్ మధ్య సమన్వయ లోపం

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో వానాకాలం ముంచుకొస్తున్న తరుణంలో బల్దియా యంత్రాంగం, హైడ్రా చేసిన ముందస్తు ఏర్పాట్లలోని లోపాలు తొలి వర్షానికే పూర్తిగా బయటపడ్డాయి. వర్షాలొస్తున్నాయంటూ వివిధ ప్రభుత్వ శాఖలతో వరుస సమన్వయ సమావేశాలు నిర్వహించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. క్షేత్రస్థాయిలో జరగాల్సిన సన్నద్ధతపై మాత్రం దృష్టి సారించలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వానాకాలం మొదలయ్యాక అత్యవసర బృందాలు, ఇతర యంత్రాంగం ఏర్పాటుకు టెండర్లు పిలవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మరోవైపు, హైడ్రా హడావుడి చూసి అంతా ఆ సంస్థే చూసుకుంటుందనే భావనతో నగరంలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు చేతులెత్తేయడంతో సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. దీని ఫలితంగా మంగళవారం కురిసిన వర్షానికి నగరవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది వాహనదారులు అర్ధరాత్రి వరకు రోడ్లపైనే నరకయాతన అనుభవించారు.నగరంలో రోడ్లపై వరద నీరు నిలవకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన వరద నాలాల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం, నాలాల పూడికతీత పనులు సరిగా జరగకపోవడం ఈ ముంపునకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. దీనికి తోడు ముంపు సమస్యను తక్షణమే సరిదిద్దే అత్యవసర బృందాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడం పరిస్థితిని మరింత తీవ్రం చేసింది. మే నెల ప్రారంభం నుండే హైడ్రా ఆధ్వర్యంలో వర్షకాల సన్నద్ధతపై సమావేశాలు నిర్వహించి, అధికారులకు సూచనలు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఆశించినట్లుగా లేదని ఈ ఒక్క వర్షంతో తేలిపోయింది. హైటెక్స్ సమీపంలోని జూబ్లీగార్డెన్ రోడ్డు నంబర్ 8 లో గతంలో భారీ వర్షం కురిస్తే 20 నిమిషాల పాటు వరద నీరు నిలిచేది. కానీ జూన్ 9న కురిసిన వర్షానికి ఇక్కడి కాలనీలు ఏకంగా నాలుగు గంటల పాటు వరద నీటిలో చిక్కుకుపోయాయి. రోడ్లపై నడుముల్లోతు నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు పూర్తిగా మునిగిపోయాయి. ఈ ప్రాంతంలో మీనాక్షి టవర్స్, వాసవి టవర్స్ వంటి భారీ బహుళ అంతస్తుల ప్రాజెక్టులు నిర్మించడంతో సహజ వరద నీటి ప్రవాహ మార్గాలన్నీ మూసుకుపోయాయి. వరద నాలాల సామర్థ్యం ప్రవాహ మార్గాల గురించి ఆలోచించకుండా ఉన్నతాధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, ఇంజనీరింగ్ లోపాలతో రోడ్లు వేయడమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. అర్ధరాత్రి వరకు రోడ్లపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయినా, సహాయం చేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు ఎవరూ



కనిపించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రోజంతా కరెంట్ కట్...**

కొన్ని గంటల క్రితం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బల్దియా పరిధిలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను దెబ్బతీసింది. విద్యుత్ ప్రధాన కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలు సైతం 24 గంటలకు పైగా కరెంట్ లేక నరకయాతన పడ్డాయి. విపత్తులు తలెత్తినప్పుడు అన్ని విభాగాలు కలిసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్‌లోని సైఫాబాద్, ఆజామాబాద్ డివిజన్లలో అధికారుల తీవ్ర జాప్యం వల్ల వినియోగదారులు కరెంట్ లేక నానాపాట్లు పడ్డారు.
ముషీరాబాద్, హిమాయత్‌నగర్, నారాయణగూడ ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వానకు పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెట్లు విరిగిపడటంతో ఇనుప విద్యుత్ స్తంభాలు వంగిపోయి, లైన్లు తెగిపడటంతో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. హైడ్రా, జీహెచ్ఎంసీ అత్యవసర సిబ్బంది రోడ్లపై పడిన చెట్లను వెంటనే తొలగించినప్పటికీ, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో అధికారులు తీవ్ర అలసత్వం ప్రదర్శించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గాంధీనగర్, హెబ్రోన్ చర్చి వీధి, వై జంక్షన్, విద్యానగర్, ఎస్బీఐ బ్యాంక్ వీధి, సీపీఎం మార్క్స్ భవన్ రాష్ట్ర కార్యాలయం వీధి, అడిక్‌మెట్ డివిజన్ ఆశీర్వాద్ అపార్ట్‌మెంట్ వీధి ప్రాంతాల్లో 24 గంటలు గడిచినా సరఫరా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**జోన్ల వారీగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల వివరాలు:**

హైదరాబాద్ సెంట్రల్: 56 స్తంభాలు
సికింద్రాబాద్: 11 స్తంభాలు
హైదరాబాద్ సౌత్: 10 స్తంభాలుసైబర్ సిటీ: 8 స్తంభాలు

ఐటీ ఉద్యోగులు, వ్యాపారుల ఇబ్బందులు

దీర్ఘకాలిక విద్యుత్ కోతల కారణంగా వర్క్ ఫ్రమ్ హోమ్ (ఇంటి నుంచి) పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు చార్జింగ్ లేక లాప్‌టాప్‌లు పనిచేయక, ఫోన్లు స్విచ్ ఆఫ్ అయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు కేబుల్ వైర్లు తెగిపోవడంతో ఇంటర్నెట్ సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. విద్యానగర్, గాంధీనగర్, అడిక్‌మెట్ ప్రాంతాల్లోని 50కి పైగా అపార్ట్‌మెంట్లు, 100కు పైగా ఇండ్లలో కరెంట్ కష్టాలు తలెత్తడంతో వ్యాపారులు అద్దెకు జనరేటర్లను తెచ్చుకుని వ్యాపారాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
అపార్ట్‌మెంట్లలో లిఫ్టులు పనిచేయకపోవడంతో వృద్ధులు నానాయాతన పడ్డారు. కరెంట్ లేకపోవడంతో మోటార్లు నడవక ట్యాంకుల్లో నీరు అయిపోయి, తాగునీటితో పాటు కనీస అవసరాలకు తీవ్ర కొరత ఏర్పడింది.

# టైటిల్ ఫైట్.. కవిత వర్సెస్ కేటీఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ అనే మూడు అక్షరాలు ఇప్పటికీ భావోద్వేగాన్ని, చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఆ పేరును తమకు కేటాయించాలని అనేక పార్టీలు ఎన్నికల సంఘం (ఈసీ) ముందు పోటీ పడుతుండగా, బీఆర్ఎస్ నేతలు ఆ పేరు ఎవరికీ ఇవ్వకూడదని ఫిర్యాదు చేశారు. ఇది కేవలం పేరు వివాదం కాదు. ఇది తెలంగాణ ఉద్యమ వారసత్వం ఎవరి చేతుల్లో ఉండాలి, ఓటర్ల ముందు గుర్తింపు ఎలా ఉండాలి అనే ప్రశ్నను లేవనెత్తుతోంది. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చుకున్నారు. దీంతో టీఆర్ఎస్ ఖాళీగా ఉంది. ఆ పేరు కోసం కొత్త పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇందులో కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని 'తెలంగాణ రక్షణ సేన' ప్రముఖంగా ఉంది. ఆ పార్టీ పేరు ప్రకటనపై 600కి పైగా అభ్యంతరాలు వచ్చాయి.బీఆర్ఎస్ మద్దతుదారులు, తెలంగాణ ఉద్యమకారులు, సామాన్య ప్రజల నుంచి ఈసీకి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో కవిత పార్టీ నేతలు త్వరలో ఎన్నికల సంఘాన్ని నేరుగా కలిసి తమ వాదనను వినిపించనున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన' కూడా టీఆర్ఎస్ పేరును తమకు కేటాయించాలని ఈసీని ఆశ్రయించింది. తెలంగాణ బయటి నుంచి వచ్చిన ఈ ప్రయత్నం, టీఆర్ఎస్ పేరు కేవలం తెలంగాణలోనే కాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని తెలుగు మాట్లాడే ప్రజల్లో కూడా గుర్తింపు కలిగి ఉందని చెబుతోందిభారతీయ రాజకీయాల్లో పార్టీ పేరు కేవలం ఒక లేబుల్ కాదు. అది ఓటర్ల మనసుల్లో నిలిచిపోయిన బ్రాండ్. టీఆర్ఎస్ పేరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంతో ముడిపడి ఉంది. ఆ ఉద్యమంలో పాల్గొన్న లక్షలాది మంది ప్రజలకు ఇది గౌరవం, గుర్తు. కొత్త పార్టీ ఆ పేరును ఉపయోగించుకుంటే, ఓటర్లు సులభంగా ఆకర్షితులవుతారు. అదే సమయంలో, బీఆర్ఎస్ తన పాత పేరును రక్షించుకోవాలనుకుంటోంది. పేరు మార్చుకున్న తర్వాత కూడా, ప్రజలు ఇంకా బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గానే గుర్తిస్తున్నారు.ఎన్నికల సంఘం ఈ వివాదంలో కీలక పాత్ర పోషించాలి. పార్టీల నమోదు నిబంధనల ప్రకారం, ఇప్పటికే ఉన్న పార్టీ పేరుకు సమీపంలో ఉన్న పేర్లను అనుమతించకూడదు. ఆఖ ఫిర్యాదు, కవిత పార్టీపై వచ్చిన వందలాది అభ్యంతరాలు, మహారాష్ట్ర పార్టీ కోరిక ఇవన్నీ ఈసీ ముందు ఉన్నాయి. ఈసీ ఒకవేళ కవిత పార్టీకి టీఆర్ఎస్ పేరు ఇస్తే, బీఆర్ఎస్ మద్దతుదారుల్లో అసంతృప్తి పెరగవచ్చు. ఒకవేళ నిరాకరిస్తే, కొత్త పార్టీలు "వారసత్వం అడ్డుకుంటున్నారు" అనే ఆరోపణలు చేయవచ్చు. రెండు వైపులా రాజకీయ లాభనష్టాలు ఉన్నాయి. అందుకే ఈసీ త్వరగా, పారదర్శకంగా నిర్ణయం తీసుకోవాలి. అన్ని పార్టీలను పిలిచి విన్నపాలు విని, స్పష్టమైన కారణాలతో తీర్పు ఇవ్వాలి.ఎన్నికల సంఘం న్యాయబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే, ఈ వివాదం తెలంగాణ రాజకీయాల్లో మరింత పరిపక్వతను తీసుకురావచ్చు. లేకపోతే, ఇది మరిన్ని గందరగోళాలకు దారితీసే ప్రమాదం ఉంది. టీఆర్ఎస్ పేరు ఎవరిది అనేది న్యాయస్థానాలు లేదా ఎన్నికల సంఘం నిర్ణయించాలి. కానీ ఆ పేరు వెనుక ఉన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశలు ఎవరూ దోచుకోకూడదు. అది మాత్రం తెలంగాణ ప్రజలే నిర్ణయించాలి.

# బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ పక్కన 8 ఎకరాల భూమి వివాదం

రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి ప్రైవేటు ఎలా అయింది?
టీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్ ప్రశ్న
ఈ భూమి వివాదం పై ఎమ్మెల్యే, కంటోన్మెంట్ అధికారులు ఎందుకు మౌనం?
ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై పలు అనుమానాలు
ఇందులో ఎవరి వాటా ఎంత?
తేల్చాల్సిన సమయం వచ్చిందన్న క్రిశాంక్

**సికింద్రాబాద్ :** బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ సమీపంలోని సుమారు 8 ఎకరాల భూమి వివాదం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.400 కోట్ల విలువైన ఈ భూమిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా ప్రభుత్వం సహకరించిందని టీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ ఆరోపించారు.శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ భూమిగా పేర్కొన్న ఈ స్థలం ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో బోర్డులు వెలుస్తుండడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఒకప్పుడు ఈ భూమిని ప్రభుత్వ ఆస్తిగా ప్రకటించి కాపాడాలని డిమాండ్ చేసిన నాయకులే నేడు మౌనం వహించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ గతంలో తన సోషల్ మీడియా వేదికగా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ చేసిన పోస్టులను ఇప్పుడు బయటపెట్టి ప్రజలకు చూపిస్తున్నామని తెలిపారు. అప్పుడు ప్రభుత్వ భూమి అయిన స్థలం ఇప్పుడు ప్రైవేట్ ఆస్తిగా ఎలా మారిందో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొందరు మంత్రులు, కంటోన్మెంట్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంలో ఎవరి పాత్ర ఎంత ఉందో పూర్తిస్థాయిలో విచారణ జరిపి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ఈ విలువైన భూమిని పేదల కోసం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి వినియోగించాల్సిందిపోయి, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అన్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని, అయితే ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే, కంటోన్మెంట్ అధికారులు, పోలీసులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ఈ భూమి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, లేకపోతే కంటోన్మెంట్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని మన్నే క్రిశాంక్ హెచ్చరించారు.

## శ్రీ చక్రిశారా ఆలయాలో రెండు సంవత్సరాల కు సంబంధించిన వేలం పాట పాడారు...



**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 12..** భోజనం పట్టణంలో ఈరోజుఉదయం 11 గంటల కు శ్రీ చక్రేశ్వర శివ మందిరం బోధనలో కొబ్బరికాయల దుకాణము పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రెండు సంవత్సర కాలానికి బహిరంగ లీజు వేలము పాట నిర్వహించడం జరిగింది లీజ్ లైసెన్స్ వేలము పాటలో నలుగురు డిపాజిట్ చెల్లించారు.
నలుగురు వేలం పాటలో పాల్గొన్నారు సంవత్సరానికి ?1,50,000/- రెండు సంవత్సరాలకు గాను మూడు లక్షలకు జి .రాజు దేవి గల్లి బోధన్ గారు అత్యధిక పాట పాడి పాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాములు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి

**హైదరాబాద్ :** మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది.అనంతరం జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ... తనను వరుసగా మూడుసార్లు గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు అతి తక్కువ ఫీజులతోనే నాణ్యమైన కార్పొరేట్ విద్యా సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక సీఎంఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని పాఠశాలలను ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే తమ ఆశయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు శ్రీదేవి, శిరీష, మున్సిపల్ చైర్మన్ జామూ రవి, మాజీ లైబ్రరీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి, దయానంద్ యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలతో పాటు అభ్యర్థుల ర్యాంకు కార్డులను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే 13, 14 తేదీల్లో ఈ కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56,000 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష అనంతరం మే 29న ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు, తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు.పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను తిఇవబి.బిణఇష్ట్రవ.జీఇ.తిని అనే అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ర్యాంకు కార్డులో సెక్షన్ల వారీగా సాధించిన మార్కులు, మొత్తం నార్మలైజ్డ్ స్కోర్, ర్యాంకు వివరాలను పొందుపరిచారు. జూలై నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది.

## 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చడమే లక్ష్యమన్న అరుణ

**హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుస్థిర నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన గుర్తింపును సొంతం చేసుకుందని బీజేపీ ఎంపీ డీకే అరుణ కొనియాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బలమైన వ్యూహంతో ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు.మహిళా సాధికారత, అన్నదాతల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అరుణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, క్రోర్‌పతి దీదీలు'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. అలాగే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ, రైతులకు ఎకరాకు రూ. 24 వేల వరకు ఎరువుల సబ్సిడీని అందిస్తోందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఎంతో భరోసానిచ్చాయని వివరించారు.మోదీ తీసుకున్న సాహసోపేతమైన, విప్లవాత్మక నిర్ణయాల వల్లే భారత్ నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అరుణ మీడియాతో వ్యాఖ్యానించారు. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపిందని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, జీఎస్టీ అమలుతో పాటు స్వచ్ఛ భారత్ అభియాన్, జన్ ధన్ యోజన వంటి మైలురాయి లాంటి కార్యక్రమాలు దేశ రూపురేఖలను సమూలంగా మార్చేశాయని, దేశ ప్రగతి-ప్రజల సంక్షేమమే రెండు కళ్లుగా సాగుతున్న ఈ పాలన రికార్డు స్థాయి విజయాలను నమోదు చేస్తోందని ఆమె కొనియాడారు.

## గౌలిపురలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్

**హైదరాబాద్ :** గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్, 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్ మరియు 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967